ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 9951775293

VIGNAN PATRIKA
# విజ్ఞాన్ పత్రిక
APTEL/2024/89102
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 108 చీఫ్ ఎడిటర్.. కలికి ఉదయ్ కుమార్ రెడ్డి, పేజీలు : 08, వెల రూ. 1/- మంగళవారం - 19 - మే - 2026



**బీసీ జనాభాలో తొలి మూడు స్థానాల్లో శ్రీకాకుళం, కర్నూలు, విశాఖ**

- రాష్ట్ర జనాభాలో సగం బీసీలే
- 2024- కులగణన నివేదికలో వెల్లడి
- 2.68 కోట్ల మందితో వెనుకబడిన వర్గాల వాటా 50.59%
- ఉత్తరాంధ్రలో బడుగులే సింహభాగం

# సిగరెట్లపై పెంచిన పన్నులను పునఃసమీక్షించాలి

## రొయ్యల మేత ధరల పెరుగుదలపై జోక్యం చేసుకోవాలి

- ఆక్వా, పొగాకు రైతుల కోసం... కేంద్రానికి చంద్రబాబు లేఖలు
- ఆక్వా, పొగాకు రైతుల సమస్యలపై కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖలు
- మేత ధరల నియంత్రణకు నెలవారీ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి వేర్వేరుగా లేఖలు రాశారు. రొయ్యల మేత ధరల పెరుగుదల, మిగతా..2లో

## ఇరాన్‌తో శాంతి చర్చలకు అమెరికా 5 కండిషన్లు


శాంతి చర్చల్లో ఇరాన్‌కు కఠిన షరతులు పెట్టిన అమెరికా




400 కేజీల యురేనియం అప్పగించాలని డిమాండ్

ఆంక్షలు ఎత్తివేస్తేనే చర్చలంటూ ఇరాన్ ఎదురు ప్రతిపాదన

అమెరికా ద్వంద్వ వైఖరిపై ఇరాన్ విదేశాంగ శాఖ తీవ్ర విమర్శలు



## తిరుమల కొండల్లో పచ్చదనం.. అటవీ సంరక్షణలో దేశానికే ఆదర్శంగా టీటీడీ

అటవీ సంరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన టీటీడీ

శేషాచల కొండల్లో 89.40 శాతానికి చేరిన పచ్చదనం

అక్రమ నరికివేత, వేట నివారణకు 24 గంటల పటిష్ట నిఘా

వన్యప్రాణుల సంరక్షణ, జీవ వైవిధ్యంపై ప్రత్యేక దృష్టి

విదేశీ మొక్కల స్థానంలో గంధం, ఎర్రచందనం పెంపకం

తిరుపతి: తిరుమల పుణ్యక్షేత్రం అనగానే శ్రీవారి దివ్యమంగళ స్వరూపంతో పాటు పచ్చని గిరులు కళ్లముందుకొస్తాయి. ఆ పవిత్ర శేషాచల కొండలు ఇప్పుడు పచ్చదనంతో మరింత కళకళలాడుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం మిగతా..2లో

# ధాన్యం సేకరణపై ప్రభుత్వం ఫోకస్

- ఖాతాల్లోకి రూ.4520 కోట్లు జమ
- 30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిన ప్రభుత్వం
- ధాన్యం తరలింపునకు 11,500 వాహనాలు
- తెలంగాణలోని రైతులకు అదిరిపోయే గుడ్ న్యూస్



హైదరాబాద్: తెలంగాణలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వ గుడ్‌న్యూస్ తెలిపింది. ధాన్యం కొనుగోలుకు సంబంధించి నగదును రైతుల ఖాతాలోకి జమ చేసింది. ఇప్పటి వరకు 30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిన తెలంగాణ ప్రభుత్వం అందుకు సంబంధించి రైతుల ఖాతాలోకి రూ.4520 కోట్లు జమ చేసింది. ఈ మేరకు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. మిగతా..2లో



## కరీంనగర్ సింహగర్జన సభ ఏ25.. కేటీఆర్ ప్రత్యేక పోస్ట్

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక సభ అయిన కరీంనగర్ సింహగర్జన సభకు 25 ఏళ్లు నిండాయి. ఈ మేరకు అప్పటి పేపర్ క్లిప్పింగ్‌లను ట్యాగ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 2001 మే 17న జరిగిన సింహగర్జన నుంచి ఇటీవలే పూర్తయిన రజతోత్సవ వేడుకల వరకు బీఆర్ఎస్ పార్టీ అదే జోష్‌లో ఉందని అన్నారు. కనుచూపు మేరల్లో అంతా అంధకారం, అన్నీ అపనమ్మకాలు, గత కాలపు గాయాలు.. ధనం బలం లేదు.. రాజకీయ బలగం లేదు. అయినా సింహగర్జన సభకి జనం పోటెత్తిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. తనను కన్నభూమి తెలంగాణ.. ఎందుకిలా గోస పడుతుందన్న ఆవేదన, మాతృభూమిపై గుండెల నిండా పొంగే తెలంగాణ ప్రేమ, రాష్ట్రాన్ని సాధించాలన్న నిండైన పట్టుదల, ప్రజలు అండగా ఉంటారన్న భరోసా.. ఈ నాలుగే ఉద్యమ నాయకుడు కేసీఆర్‌ను నడిపించిన నాలుగు రథ చక్రాలని కేటీఆర్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.



## 'సర్'పై రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ఉద్యోగుల మీద నమ్మకం లేదేమో!

కేంద్రమే డబ్బులు ఇస్తుంటే ధాన్యం కొనుగోళ్లకు ఇబ్బందేంటి?

అనర్హుల ఓట్లు కచ్చితంగా తొలగిస్తారు

బండి భగీరథ్ కేసులో కేంద్ర ప్రమేయం ఉండదు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ఇటీవల వరికి కనీస మద్దతు ధర పెంచినా.. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ధాన్యం ఇంకా కల్లాల్లోనే ఉందని మిగతా..2లో

## భారత్‌కు డబుల్ షాక్.. రష్యా చమురుపై అమెరికా ఆంక్షలతో కొత్త చిక్కులు




రష్యా చమురుపై అమెరికా ఆంక్షల మినహాయింపునకు ముగింపు

ఇరాన్ యుద్ధంతో ఇప్పటికే అస్థిరంగా చమురు సరఫరా

భారత్‌పై ఒకేసారి రెండు వైపుల నుంచి ఇంధన ఒత్తిడి


# మూడు రాష్ట్రాల్లో హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టు

## 3 గంటల్లో హైదరాబాద్-ముంబయి

- తెలంగాణలో 93 కిమీ.. కోకాపేట, వికారాబాద్‌లలో రైల్వేస్టేషన్లు
- మహారాష్ట్ర పరిధిలో 3 ప్రాంతాల్లో 35 కిమీ మేర భూగర్భ మార్గం
- స్టేషన్లు 12.. వేగం 300 కిమీ.. దూరం 671 కిమీ



హైదరాబాద్: హైదరాబాద్ నుంచి దేశ ఆర్థిక రాజధాని ముంబయి నగరానికి ప్రస్తుతం రోడ్డు మార్గంలో అయితే సుమారు 12 గంటలు..మిగతా..2లో




## ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలి

### కీలక రంగాల్లో పరస్పరం సహకరించుకుందాం

సహకారమే మన బలం

భారత ప్రధాని మోదీ, స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్‌స్సన్ నిర్ణయం

బంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయం



గోథెన్‌బర్గ్: సహకారమే మన బలమని భారత ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మోదీ స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టర్‌స్సన్‌తో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య మిగతా..2లో

## ఇరాన్‌లో శ్రీమహావిష్ణువు ఆలయం... ఎక్కడుందో చెప్పిన అమితాబ్ బచ్చన్




ఇరాన్‌లోని విష్ణు ఆలయం వీడియోను షేర్ చేసిన అమితాబ్ బచ్చన్

135 ఏళ్ల ఆలయాన్ని పొరపాటున పురాతన ఆలయంగా పేర్కొన్న బిగ్ బీ

1892లో భారత వ్యాపారుల కోసం ఈ ఆలయం నిర్మాణం

## సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 38కి పెంపు.. ఆర్డినెన్స్ జారీ చేసిన రాష్ట్రపతి

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 34 నుంచి 38కి పెంచిన కేంద్ర ప్రభుత్వం

ఈ మేరకు జారీ చేసిన ఆర్డినెన్స్‌కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం

పెండింగ్‌లో ఉన్న 92,000 కేసులను తగ్గించే లక్ష్యంతో ఈ నిర్ణయం

1956 నాటి న్యాయమూర్తుల సంఖ్య చట్టానికి సవరణ

ఢిల్లీ: దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జడ్జీల సంఖ్యను 34 నుంచి 38కి పెంచుతూ ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ ఆర్డినెన్స్‌పై ఆమోదముద్ర వేయడంతో ఇది తక్షణమే అమల్లోకి వచ్చింది. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని మిగతా..2లో



VIGNAN PATRIKA APTEL/2024/89102
విజ్ఞాన్ పత్రిక
తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)



# ఇరాన్‌తో శాంతి చర్చలకు అమెరికా 5 కండిషన్లు

ఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది. చర్చలు ముందుకు సాగాలంటే ఇరాన్ ముందు అమెరికా ఐదు కఠినమైన షరతులు ఉంచినట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ షరతులు ఇరాన్‌కు ఆమోదయోగ్యంగా లేకపోవడంతో చర్చల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఇరాన్‌కు చెందిన 'ఫార్స్ న్యూస్' ఏజెన్సీ కథనం ప్రకారం గతంలో విధించిన ఆంక్షల వల్ల జరిగిన నష్టానికి ఎలాంటి పరిహారం చెల్లించే ప్రసక్తే లేదని అమెరికా స్పష్టం చేసింది. చర్చల్లో భాగంగా 400 కిలోల శుద్ధి చేసిన యురేనియంను తమకు అప్పగించాలని డిమాండ్ చేసింది. అంతేకాకుండా, ఇరాన్‌లోని అణు కేంద్రాల్లో ఒక్కదానికి మాత్రమే పనిచేసే అనుమతి ఉంటుందని మరో షరతు పెట్టింది. విదేశాల్లో స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తుల్లో 25 శాతం కూడా విడుదల చేసేందుకు నిరాకరించినట్లు సమాచారం. ఈ షరతులన్నింటికీ ఇరాన్ అంగీకరించినా, అమెరికా-ఇజ్రాయెల్ దాడుల ముప్పు మాత్రం తొలగిపోదని కూడా ఈ నివేదిక పేర్కొంది. అమెరికా తీరుపై ఇరాన్ కూడా తీవ్రంగా స్పందించింది. శాంతి చర్చలు జరగాలంటే తమకు కూడా ఐదు 'విశ్వాసం కలిగించే' షరతులు ఉన్నాయని తేల్చి చెప్పింది. అన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా లెబనాన్‌లో ఘర్షణలకు ముగింపు పలకాలని, తమపై విధించిన ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని, స్తంభింపజేసిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేసింది. యుద్ధ నష్టాలకు పరిహారం చెల్లించడంతో పాటు, కీలకమైన చమురు రవాణా మార్గమైన హర్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమత్వాన్ని గుర్తించాలని కోరింది. ఈ పరిణామాలపై ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బకాయి తీవ్రంగా స్పందించారు. శాంతి, స్థిరత్వం పేరుతో అమెరికా, ఇజ్రాయెల్ నాటకాలాడుతున్నాయని, వారే సంక్షోభాన్ని సృష్టించి శాంతి పరిరక్షకులుగా నటిస్తున్నారని ఆయన ఆరోపించారు. "విధ్వంసం సృష్టించి, దాన్నే శాంతి అని పిలవడం వారి పాత ఎత్తుగడ" అని సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు. మరోవైపు, అమెరికా మళ్లీ సైనిక దాడులకు పాల్పడితే మరింత తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇరాన్ సైనిక అధికార ప్రతినిధి హెచ్చరించారు.

### భారత్‌కు డబుల్ షాక్.. రష్యా చమురుపై

# అమెరికా ఆంక్షలతో కొత్త చిక్కులు

ఢిల్లీ: గత కొన్నాళ్లుగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇంధన సంక్షోభం నుంచి అతి తక్కువ నష్టంతో బయటపడుతూ వచ్చిన భారత్‌కు ఇప్పుడు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రష్యా నుంచి చమురు దిగుమతులపై అమెరికా విధించిన ఆంక్షలకు ఇచ్చిన మినహాయింపు గడువు ఆదివారంతో ముగిసింది. ఈ నిర్ణయంతో భారత్ ఇంధన సమీకరణాలు పూర్తిగా మారిపోయే ప్రమాదం ఏర్పడింది. ఒకవైపు ఇరాన్ యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధిలో చమురు రవాణా అస్థిరంగా మారగా, ఇప్పుడు రష్యా చమురుపై ఆంక్షల ముప్పు భారత్‌ను రెండు వైపుల నుంచి ఒత్తిడిలోకి నెట్టింది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో భారత్ ఆ అవకాశాన్ని అందిపుచ్చుకుంది. తక్కువ ధరకే లభిస్తున్న రష్యా చమురును భారీగా దిగుమతి చేసుకుని ద్రవ్యోల్బణం నుంచి రక్షణ కవచంగా వాడుకుంది. మే నెలలో రికార్డు స్థాయిలో రోజుకు 2.3 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురును భారత్ దిగుమతి చేసుకుంది. కొన్ని సందర్భాల్లో ఇది మన మొత్తం చమురు దిగుమతుల్లో సగానికి చేరింది. అయితే, తాజాగా అమెరికా తీసుకున్న నిర్ణయంతో భారత రిఫైనరీలకు ఆంక్షల భయం పట్టుకుంది.

తప్పని ధరల పెంపు?


ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 105 డాలర్లకు పైగా ట్రేడ్ అవుతోంది. ఇరాన్ యుద్ధం కారణంగా మధ్యప్రాచ్యం నుంచి చమురు సరఫరా ఎప్పుడు నిలిచిపోతుందో తెలియని పరిస్థితి. ఇప్పుడు చౌకగా లభించే రష్యా చమురుకు కూడా ఆంక్షల ముప్పు ఏర్పడటంతో భారత్‌కు గడ్డుకాలం తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. తన అవసరాల్లో 85 శాతానికి పైగా చమురును దిగుమతి చేసుకునే భారత్‌పై ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుంది. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను ఇటీవల లీటర్‌కు రూ.3 చొప్పున పెంచారు. తాజా పరిణామాలతో మళ్లీ ధరలు పెంచడం అనివార్యమని తెలుస్తోంది. పెట్రోస్ స్టోన్ ఎల్ఎల్‌పీ డైరెక్టర్ రిషభ్ జైన్ మాట్లాడుతూ "ఇంధన ధరల పెంపుతో దేశీయ లాజిస్టిక్స్, అంతర్జాతీయ రవాణా ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయి. చాలా కంపెనీలు ఉత్పత్తిని తగ్గించి, తమ వద్ద ఉన్న నిల్వలతోనే ఆర్డర్లను పూర్తి చేస్తున్నాయి" అని వివరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. పన్నులు తగ్గించడం, సబ్సిడీలు ఇవ్వడం వంటి చర్యలు ఖజానాపై భారం మోపుతాయి. మరోవైపు, ధరలు పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుంది. ఈ సంక్షోభం ఇలాగే కొనసాగితే, గతంలో మాదిరిగా ఇంధనాన్ని ఆదా చేసేందుకు వర్క్ ఫ్రమ్ హోమ్, కార్యాలయ వేళల్లో మార్పులు వంటి చర్యలను ప్రభుత్వం మళ్లీ పరిశీలించే అవకాశం లేకపోలేదు.

# ఇరాన్‌లో శ్రీమహావిష్ణువు ఆలయం... ఎక్కడుందో చెప్పిన అమితాబ్ బచ్చన్

ఢిల్లీ: బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ తన సోషల్ మీడియా ఫాలోయర్స్‌కు చరిత్ర పాఠాలు చెప్పే ప్రయత్నం చేశారు. ఆదివారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఇరాన్‌లోని బందర్ అబ్బాస్‌లో ఉన్న ఒక హిందూ విష్ణు ఆలయం వీడియోను పంచుకున్నారు. 'ఏ విష్ణు జాన్' అనే పర్షియన్ గీతాన్ని జతచేసి ఈ వీడియోను పోస్ట్ చేశారు. అయితే, సుమారు 135 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయాన్ని ఆయన పొరపాటున "పురాతన ఆలయం" అని పేర్కొనడం చర్చనీయాంశమైంది. "ఇరాన్‌లోని బందర్ అబ్బాస్‌లో ఉన్న పురాతన హిందూ విష్ణు ఆలయం.. 1892లో ఖజార్ శకంలో నిర్మించబడింది. నగరంలో పనిచేస్తున్న భారతీయ హిందూ వ్యాపారుల కోసం దీనిని నిర్మించారు" అని అమితాబ్ తన క్యాప్షన్‌లో రాసుకొచ్చారు. ఆయన చెప్పినట్లుగా ఇది 1892లో నిర్మితమైనప్పటికీ, దానిని పురాతన ఆలయంగా అభివర్ణించడంపై నెటిజన్లు స్పందిస్తున్నారు. భారత్, ఇరాన్ మధ్య వేల సంవత్సరాల నాటి సాంస్కృతిక, చారిత్రక బంధం ఉంది. 1947లో దేశ విభజనకు ముందు భారత్, ఇరాన్‌కు సరిహద్దు ఉండేది. శతాబ్దాలుగా ఈ రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు కొనసాగాయి. మొఘలుల కాలంలో పర్షియన్ భాష మన పరిపాలన, సాహిత్యం, వాస్తుశిల్పంపై తీవ్ర ప్రభావం చూపింది. స్వాతంత్ర్యం తర్వాత 1950లో ఇరు దేశాలు అధికారికంగా దౌత్య సంబంధాలను నెలకొల్పుకున్నాయి. ఇటీవలి కాలంలో చబహార్ పోర్ట్ వంటి ప్రాజెక్టులతో ఈ బంధం మరింత బలపడింది. అమితాబ్ పోస్ట్ నేపథ్యంలో ఈ చారిత్రక సంబంధాలపై మరోసారి చర్చ మొదలైంది.

### బీసీ జనాభాలో తొలి మూడు స్థానాల్లో

# శ్రీకాకుళం, కర్నూలు, విశాఖ



అమరావతి: రాష్ట్ర జనాభాలో వెనుకబడిన తరగతుల వారే సగానికిపైగా ఉన్నారు. రాష్ట్ర మొత్తం జనాభా 5.31 కోట్లు కాగా, అందులో 2.68 కోట్ల మందితో బీసీల వాటా 50.59 శాతంగా ఉంది. వైకాపా ప్రభుత్వ హయాంలో 2024 ఎన్నికల ముందు (ఫిబ్రవరిలో) అప్పటి సచివాలయ సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కులగణన ద్వారా ఈ వివరాలు వెల్లడయ్యాయి. నియోజకవర్గాల వారీగానూ బీసీల్లో ఏ కులం వారు ఎంత జనాభా ఉన్నారో వివరాలు సేకరించిన అప్పటి ప్రభుత్వం.. ఆ నివేదికను బహిర్గతం చేయకుండా తొక్కిపెట్టింది. సామాజికవర్గాల వారీగా వైకాపాకు అనుకూలంగా శాసనసభ స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కోసమే అప్పట్లో సీఎం జగన్ ఈ నివేదికను బయటపెట్టలేదని విమర్శలొచ్చాయి. తాజాగా ఈ నివేదిక వెలుగులోకి వచ్చింది. ఇటీవల కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ సచివాలయ సిబ్బందితో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే దాదాపు పూర్తైంది. అందులోనూ బీసీ జనాభా దాదాపు ఇంతే శాతం ఉన్నట్లు తెలుస్తోంది.

బీసీల్లో 138 కులాలు

రాష్ట్రంలో బీసీలను 5 కేటగిరీలుగా విభజించారు. ఇందులో మొత్తం 138 కులాలున్నాయి. బీసీ-ఏ కింద 51, బీసీ-బీ కింద 27, బీసీ-సీ కింద ఒకటి, బీసీ-డీ కింద 45, బీసీ-ఇ కింద 14 కులాలున్నాయి.

శ్రీకాకుళం జిల్లా జనాభాలో 80.83% బీసీలే..

ఆయా జిల్లాల్లో మొత్తం జనాభాలో బీసీల శాతం పరంగా శ్రీకాకుళం తొలి స్థానంలో ఉంది. ఈ జిల్లా జనాభాలో 80.83% (19.29 లక్షలు) మంది వెనుకబడిన వర్గాలే. 76.55 శాతంతో (15.14 లక్షలు) రెండో స్థానంలో విజయనగరం, 72.73 శాతంతో (12.74 లక్షలు) మూడో స్థానంలో అనకాపల్లి జిల్లాలు ఉన్నాయి. తర్వాతి స్థానాల్లో కర్నూలు (69.18%), విశాఖ (67.07%), అనంతపురం (60.25%) జిల్లాలున్నాయి. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా పరిశీలిస్తే బీసీ జనాభా అత్యధికంగా ఉత్తరాంధ్రలోనే ఉంది. కనిష్ఠంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో బీసీల జనాభా కేవలం 3.26 శాతమే ఉంది. పోలవరం (15.16%), తూర్పు గోదావరి (29.43%), ప్రకాశం (33.91%), డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ (38.73%) జిల్లాల్లోనూ బీసీ జనాభా తక్కువే ఉంది.

84.72 లక్షల మంది బీసీ-ఏలు..

బీసీల్లో ఉపవర్గాల వారీగా పరిశీలించగా.. అత్యధికంగా బీసీ-ఏలు 84.72 లక్షల మంది ఉన్నారు. తర్వాత బీసీ-డీ (82.88 లక్షలు), బీసీ-బీ (67.42 లక్షలు), బీసీ-ఈ (32.12 లక్షలు), బీసీ-సీ (1.7 లక్షలు) వర్గాల వారున్నారు.

బీసీ-ఏ సామాజిక వర్గాలకు చెందినవారు ఎక్కువగా శ్రీకాకుళం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఉన్నారు. బీసీ-బీ జనాభా కర్నూలు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఎక్కువగా ఉంది. బీసీ-సీ వర్గాలు పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో ఎక్కువగా ఉన్నారు. నీ బీసీ-డీ జనాభా విజయనగరం, అనకాపల్లి, శ్రీకాకుళం జిల్లాల్లో అత్యధికంగా ఉంది. నీ బీసీ-ఈ వర్గాలు కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో ఎక్కువగా ఉన్నారు.

సంఖ్యాపరంగానూ అగ్రస్థానం శ్రీకాకుళానిదే

బీసీల జనసంఖ్య పరంగా చూసినా అగ్రస్థానం శ్రీకాకుళం జిల్లాదే. ఇక్కడ అత్యధికంగా 19.29 లక్షల మంది వెనుకబడిన తరగతుల వారున్నారు. తర్వాతి స్థానాల్లో కర్నూలు (18.85 లక్షలు), విశాఖ (15.48 లక్షలు), అనంతపురం (15.25 లక్షలు), విజయనగరం (15.14 లక్షలు), అనకాపల్లి (12.74 లక్షలు), శ్రీసత్యసాయి (12.02 లక్షలు) జిల్లాలు ఉన్నాయి. కాకినాడ, నెల్లూరు, నంద్యాల జిల్లాల్లో సుమారు 10 లక్షల చొప్పున ఉన్నారు. అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 22,878 మంది ఉండగా, పోలవరం (60,038 మంది), బాపట్ల (5.08 లక్షలు), పార్వతీపురం మన్యం (5.14 లక్షలు), మార్కాపురం (5.16 లక్షలు) జిల్లాల్లోనూ బీసీ జనసంఖ్య తక్కువగా ఉంది.

# సిగరెట్లపై పెంచిన పన్నులను పునఃసమీక్షించాలి

మొదటి పేజి తరువాయి

పొగాకుపై అధిక పన్నుల భారం వంటి కీలక అంశాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆక్వా రైతులకు ఊరట కల్పించండి..

రాష్ట్రంలో రొయ్యల మేత ధరలు విపరీతంగా పెరగడంపై ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. 2026 జనవరి నుంచి మే మధ్య కాలంలో సోయా, ఫిష్ మీల్ వంటి ముడిసరుకుల ధరలు 20 శాతానికి పైగా పెరిగాయని, దీంతో మేత తయారీ ఖర్చు కిలోకు రూ.31కి పైగా పెరిగిందని లేఖలో ప్రస్తావించారు. ముడిసరుకుల ధరలు తగ్గినప్పుడు రైతులకు ప్రయోజనం బదిలీ చేయని కంపెనీలు, ఇప్పుడు భారాన్ని మోపడం సరికాదని రైతులు వాదిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫిష్ మీల్ ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, సోయా దిగుమతులపై ఆంక్షలు సడలించాలని కేంద్రాన్ని కోరారు. మరోవైపు, పౌల్ట్రీ తరహాలో ముడిసరుకుల ధరల ఆధారంగా మేత ధరలను ప్రతి నెలా సమీక్షించే విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

పొగాకు రైతులను ఆదుకోండి..

ఇదే సమయంలో, ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా సీఎం దృష్టి సారించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు వేర్వేరు లేఖలు రాశారు. సిగరెట్లపై జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీని భారీగా పెంచడం వల్ల కొనుగోళ్లు మందగించాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. గతేడాది వేలంలో కిలోకు రూ.280 ఉన్న ప్రారంభ ధర, ఈ ఏడాది రూ.250కి పడిపోయిందని తెలిపారు. ఈ పన్నుల విధానం వల్ల 43 వేల మంది రైతులు, లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.

# ధాన్యం సేకరణపై ప్రభుత్వం ఫోకస్

మొదటి పేజి తరువాయి

2025-26 రబీ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా మరియు సమర్థవంతంగా నిర్వహించేందుకు పౌరసరఫరాల శాఖ పూర్తి సామర్థ్యంతో పనిచేస్తోంది. ఇప్పటి వరకు విజయవంతంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశాలతో వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎలాంటి జాప్యం లేకుండా కనీస మద్దతు ధర కింద రూ.4,520 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసింది.

ధాన్యం సేకరణపై ప్రభుత్వం ఫోకస్

రైతులు సన్న మరియు దొడ్డు రకాల ధాన్యాన్ని భారీగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేయగా, మిగిలిన 21 లక్షల మెట్రిక్ టన్నుల మేర దొడ్డురకం ధాన్యాన్ని సేకరించడం జరిగింది. ప్రస్తుతం ధాన్యం కొనుగోళు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో, భారీగా వస్తున్న ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని జిల్లాల్లో కలిపి మొత్తం 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు చురుగ్గా పనిచేస్తున్నాయి. ఈ విస్తృతమైన క్షేత్రస్థాయి వ్యవస్థలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 4,350 కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 3,563 కేంద్రాలు, మరియు ఇతర అనుబంధ సంస్థల ద్వారా 662 కేంద్రాలు నడుపబడుతున్నాయి. కొనుగోలు కార్యకలాపాలు సజావుగా సాగడానికి మరియు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని పూర్తిగా సంరక్షించడానికి, పౌరసరఫరాల శాఖ ముందస్తుగానే ఈ కేంద్రాల వద్ద 18.6 కోట్ల గన్నీ బ్యాగ్‌లను మరియు తగిన సంఖ్యలో టార్పాలిన్లను సిద్ధంగా ఉంచింది.

ధాన్యం తరలింపునకు 11,500 వాహనాలు

క్షేత్రస్థాయిలో నిల్వల సమస్య తలెత్తకుండా మరియు కొనుగోలు కేంద్రాలు ప్రతిరోజూ కొత్త ధాన్యాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండేలా, పౌరసరఫరాల శాఖ వేగవంతమైన రవాణా కార్యకలాపాలను అమలు చేస్తోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా నేరుగా కేంద్రాల నుండి మిల్లులకు తరలించడానికి లారీలు, ట్రాక్టర్లు, డీసీఎం (ఐజవీ)లతో కూడిన సుమారు 11,500 రవాణా వాహనాలను అందుబాటులో ఉంచింది. అంతేకాకుండా, లోడింగ్ మరియు అన్‌లోడింగ్ ప్రక్రియలను దగ్గరుండి పర్యవేక్షించడానికి, పారదర్శకతను నిర్ధారించడానికి కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద కూడా ప్రత్యేక అధికారులను వ్యూహాత్మకంగా నియమించింది.

# మూడు రాష్ట్రాల్లో హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టు

మొదటి పేజి తరువాయి

రైల్లో అయితే దాదాపు 15 గంటల సమయం పడుతోంది. బుల్లెట్ రైల్లో గంటకు గరిష్ఠంగా 300 కిమీ వేగంతో కేవలం మూడు గంటల్లో చేరుకునేలా హైదరాబాద్-పుణె-ముంబయి హైస్పీడ్ రైలు కారిడార్ ప్రణాళికలు తయారయ్యాయి. ఇప్పటికే సర్వే పూర్తి కాగా, తాజాగా డీపీఆర్ కూడా సిద్ధం అయిందని నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్) రాష్ట్ర ప్రభుత్వానికి తాజాగా తెలిపింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యాక బుల్లెట్ (హైస్పీడ్) రైల్లో హైదరాబాద్ నుంచి ముంబయికి కనిష్ఠంగా 2.55 గంటలు, గరిష్ఠంగా 3.13 గంటల్లో చేరుకోవచ్చని పేర్కొంది. ఈ ప్రాజెక్టులో మరో ఆసక్తికరమైన అంశం ఉంది. మహారాష్ట్ర పరిధిలోని మూడు ప్రాంతాల్లో మొత్తం 35.30 కిమీ మేర భూగర్భ మార్గం నిర్మిస్తారు. ఈ కారిడార్‌లోని ఖండాల ఘాట్ ప్రాంతంలో మొత్తం 13 చోట్ల కొండల్ని తొలిచి సొరంగాల నిర్మాణం చేపడతారు. మొత్తం దూరం 24 కిలోమీటర్లు. హైదరాబాద్‌లో మెట్రో రైలు కోసం పిల్లర్లపై నిర్మించిన ట్రాక్ మాదిరిగా హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మాణం ఉంటుంది. కొండ ప్రాంతాలు, భూగర్భంలో, నదుల మీదుగా నిర్మాణానికి ప్రతిపాదించిన ఈ హైస్పీడ్ రైలు కారిడార్‌లో అనేక విశేషాలున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా తొమ్మిది రాష్ట్రాల పరిధిలో 7 హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టుల్ని ప్రకటించగా.. ఇందులో 3 హైదరాబాద్ నుంచి ఉన్నాయి. హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు సర్వే దశలో ఉండగా హైదరాబాద్-పుణె-ముంబయి ప్రాజెక్టు సర్వే పూర్తి కావడంతోపాటు డీపీఆర్‌ను సైతం ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్ సిద్ధం చేసింది. ఈ కారిడార్ మొత్తం దూరం 671 కిమీ. ఇందులో 93 కిమీ (14 శాతం)తెలంగాణలో, 121 కిమీ (18 శాతం) కర్ణాటకలో, అత్యధికంగా 457 కిమీ (68 శాతం) మహారాష్ట్రలో ఉంటుంది.

**రైలు ఆగే స్టేషన్లు..**

**తెలంగాణలో: వికారాబాద్, హైదరాబాద్ (కోకాపేట)**

**కర్ణాటకలో: కలబురిగి**

**మహారాష్ట్రలో: విక్రోలి, థానే, నవీ ముంబయి, లోనావాలా, పింప్రిచించ్వాడ్, పుణె, బారామతి, పంఢర్‌పుర్, సోలాపుర్**

**ఒక్కో స్టేషన్‌కు 247 ఎకరాలు...**

బుల్లెట్ రైళ్ల పరుగులో వేగమే కాదు..అవి ఆగే స్టేషన్లలోనూ ప్రత్యేకత ఉండనుంది. సాధారణ స్టేషన్ల మాదిరి కాకుండా అంతర్జాతీయ ప్రమాణాల్లో ఈ రైల్వేస్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. ఒక్కో స్టేషన్ ప్రాంగణానికి భవన నిర్మాణం, పార్కింగ్ ఇతర సదుపాయాల కోసం 247 ఎకరాల భూమి అవసరం అవుతుందని అంచనా వేశారు. పెద్దఎత్తున భూమి కావాలని ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇటీవల తొలుత రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తాజాగా సీఎస్ రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ (రవాణా, ఆర్‌అండ్‌బీ) వికాస్‌రాజ్‌తో ఆ సంస్థ అధికారులు సమావేశమైన సందర్భంలో ఈ ప్రాజెక్టు విశేషాలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారం గురించి వివరించారు. రాష్ట్రంలో తొలుత కోకాపేట, వికారాబాద్‌లలో హైస్పీడ్ స్టేషన్లను గుర్తించగా..తాజాగా శంషాబాద్ చేరింది. స్టేషన్ నిర్మించే ప్రాంతాన్ని గుర్తించాల్సి ఉంది. మొత్తంగా ఎయిర్‌పోర్ట్ సమీపంలోనే ఉంటుంది. వికారాబాద్, కోకాపేట స్టేషన్ల నిర్మాణాలు, ప్రాంగణాలకు మొత్తం 247 ఎకరాలు కావాలని ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. డిపో కోసం భారీగా భూమి కావాలని అడిగింది.

**నదులపై భారీ వంతెనలు..**

ఈ ప్రాజెక్టు మార్గంలో మొత్తం 101 వంతెనలను నిర్మించనున్నారు. ఇందులో 13 స్టీల్ వంతెనలు ఉంటాయి. ప్రధాన నదులపై 29 భారీ వంతెనలు ప్రతిపాదించారు. ములా-ముఠా నదిపై 360 మీటర్ల పొడవైన వంతెన..భీమా నదిపై 280 మీటర్ల వంతెన, బోరి నదిపై 225 మీటర్ల వంతెన నిర్మిస్తారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికుల సంఖ్యపైన అంచనాలు రూపొందించారు. ప్రారంభ సంవత్సరంలో రోజుకు 63,494 మంది..2041 నాటికి 95,050.. 2051కి 1,22,727.. 2061 నాటికి 1,52,092 మంది ప్రయాణిస్తారని అంచనా. వికారాబాద్ హైస్పీడ్ రైలు స్టేషన్‌కు 2.3 కిమీ దూరంలో రైల్వే స్టేషన్, 3 కిమీ దూరంలో వికారాబాద్ పట్టణం ఉన్నాయి. ప్రతిపాదిత స్టేషన్ ప్రాంతం భూమి ప్రైవేటుది. కోకాపేట హైస్పీడ్ రైలు స్టేషన్‌కు ప్రతిపాదిత మెట్రో రైలు స్టేషన్ (కోకాపేట నియోపోలిస్) 0.5 కిమీ దూరంలో, ఔటర్ రింగ్‌రోడ్ కేవలం 0.01 కిమీ దూరంలో, లింగంపల్లి రైల్వేస్టేషన్ 13 కిమీ దూరంలో ఉన్నాయి. ప్రతిపాదిత స్టేషన్ ప్రాంతం భూమి కొంత ప్రైవేటుది, కొంత ప్రభుత్వానిది.

**ఒక్కో రైల్లో 16 బోగీలు, 1,215 మంది ప్రయాణికులు**

ఒక్కో బుల్లెట్ రైల్లో 16 బోగీలు ఉంటాయి. ఒకేసారి మొత్తం 1,215 మంది ప్రయాణించే సామర్థ్యంతో సీట్లు ఉంటాయి. ప్రాజెక్టు ఆపరేషన్ కోసం మహారాష్ట్రలోని థానేలో ఒక భారీ బుల్లెట్ రైళ్ల డిపో, వర్క్‌షాప్‌ను..హైదరాబాద్‌లో మరో డిపోను ఏర్పాటు చేస్తారు. ముంబయిలో ఆపరేషన్ కంట్రోల్ సెంటర్‌ను ప్రతిపాదించారు

# ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలి

మొదటి పేజి తరువాయి

ఇరుదేశాల మధ్య సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని ఈ సందర్భంగా ఇరుదేశాలు అంగీకరించాయి. భారత్--ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్యం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం స్ఫూర్తితో తమ ప్రజల ప్రయోజనం కోసం కొత్త అవకాశాలను అన్వేషించాలని నిర్ణయించారు. వ్యాపారం, వాణిజ్యం, టెక్నాలజీ, రక్షణ సహా కీలక రంగాల్లో పరస్పర సహకారంపై సంప్రదింపులు జరిపారు. సహకారమే మన బలమని ఉద్ఘాటించారు. రెండో రోజుల పర్యటన నిమిత్తం నెదర్లాండ్స్ నుంచి ఆదివారం ఉదయం స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్‌కు చేరుకున్న మోదీకి ఘనస్వాగతం లభించింది. మోదీ గౌరవార్థం ఆయన ప్రయాణించిన విమానానికి స్వీడన్ ఎయిర్‌ఫోర్స్ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. గోథెన్‌బర్గ్ ఎయిర్‌పోర్టులో మోదీకి స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ సాదర స్వాగతం పలికారు. మోదీకి స్వాగతం పలకడానికి స్వీడన్‌లోని ప్రవాస భారతీయులు తరలివచ్చారు. మోదీ రాకను పురస్కరించుకొని నిర్వహించిన సంగీత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం మోదీ, క్రిస్టర్సన్ మధ్య ప్రతినిధుల స్థాయి భేటీ జరిగింది. ఇరు పక్షాలు ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించారు.

ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంపొందించడానికి అందుబాటులో ఉన్న నూతన మార్గాలపై చర్చించారు. హరిత పరివర్తన, కృత్రిమ మేధ(ఏఐ), వర్ధమాన సాంకేతికతలు, స్టార్టప్‌లు, సప్లై చైన్లు, రక్షణ, అంతరిక్షం, వాతావరణ చర్యలు సహా ప్రజల మధ్య సంబంధాల విషయంలో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై భారత్, నెదర్లాండ్స్ ప్రత్యేకంగా దృష్టి సారించాయి.

ప్రధాని మోదీకి 'పోలార్ స్టార్' గౌరవం

ప్రధాని మోదీ స్వీడన్ అత్యున్నత పురస్కారం 'రాయల్ ఆర్డర్ ఆఫ్ పోలార్ స్టార్, డిగ్రీ కమాండర్ గ్రాండ్ క్రాస్'అందుకున్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి చేసిన కృషి, దూరదృష్టి కలిగిన నాయకత్వానికి గుర్తింపుగా ఈ పురస్కారం అందజేసినట్లు స్వీడన్ యువరాణి విక్టోరియా ప్రకటించారని విదేశాంగ శాఖ తెలిపింది.

భారత్, నెదర్లాండ్స్ మధ్య ఇక వ్యూహాత్మక భాగస్వామ్యం

ద హేగ్: అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో భారత్, నెదర్లాండ్స్ దేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లాయి. ఇకపై ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ నెదర్లాండ్స్‌లో పర్యటించారు. ఆ దేశ ప్రధానమంత్రి రోబ్ జెటెన్‌తో సమావేశమయ్యారు. ఇరుదేశాలు మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రక్షణ, అరుదైన ఖనిజాలు సహా కీలక రంగాల్లో పరస్పర సహకారం కోసం 17 ఒప్పందాలపై భారత్, నెదర్లాండ్స్ సంతకాలు చేశాయి. పశ్చిమాసియా పరిణామాలపై ఇద్దరు ప్రధానమంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన సరఫరాలో అంతరాయాల వల్ల ప్రపంచదేశాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. భేటీ తర్వాత వారిద్దరూ ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

### సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 38కి పెంపు..

# ఆర్డినెన్స్ జారీ చేసిన రాష్ట్రపతి

మొదటి పేజి తరువాయి

సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, ప్రజలకు సత్వర న్యాయం అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92 వేలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో, న్యాయమూర్తుల సంఖ్యను పెంచడం ద్వారా కేసుల విచారణను వేగవంతం చేయవచ్చని కేంద్రం భావిస్తోంది. ఈ ఆర్డినెన్స్ ద్వారా 'సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) చట్టం, 1956'లోని సెక్షన్ 2ను సవరించారు. దీని ప్రకారం భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కాకుండా ఇతర న్యాయమూర్తుల సంఖ్య 33 నుంచి 37కు పెరిగింది. దీంతో సీజేఐతో కలిపి మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 38కి చేరింది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరగనందున, రాజ్యాంగంలోని ఆర్టికల్ 123 కింద కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి చట్టరూపం కల్పించనున్నట్లు కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. ఈ తాజా నిర్ణయంతో ఏర్పడిన నాలుగు అదనపు న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం త్వరలో పేర్లను సిఫార్సు చేసే ప్రక్రియను ప్రారంభించనుంది.

### 'సర్'పై రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ఉద్యోగుల మీద

# నమ్మకం లేదేమో!

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ఇటీవల వరికి కనీస మద్దతు ధర పెంచినా.. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ధాన్యం ఇంకా కల్లాల్లోనే ఉందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. 'సర్'పై సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. యుద్ధం వల్ల ఇంధనం ధరలు పెరిగితే అప్రజాస్వామికమని సీఎం ఆరోపించడం సరైంది కాదన్నారు. ఆదివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. "కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చి మోసం చేసింది. రాష్ట్రంలో కనీసం ధాన్యం కొనలేని పరిస్థితి నెలకొంది. రైతులు అనేక ప్రాంతాల్లో ఆందోళనలు చేస్తున్నారు. యూపీఏ హయాంలో ధాన్యం క్వింటాకు రూ.1,300 గిట్టుబాటు ధర ఉండేది. మోదీ ప్రభుత్వం దాన్ని రూ.2,360కు పెంచింది. ధాన్యం కొనుగోలుకు ప్రతి పైసా కేంద్రమే ఇస్తుంది. రాష్ట్రంపై రూపాయి కూడా భారం పడదు. మొత్తం కేంద్రమే భరిస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లు ఎందుకు ఆలస్యం చేస్తుందో చెప్పాలి. రేవంత్‌రెడ్డి సర్కారు ధాన్యం మీద బోనస్ అని చెప్పి మాట తప్పింది. రాష్ట్ర మంత్రులంతా ఒక్కో జిల్లాకు వెళ్లి కొనుగోళ్లపై దృష్టి పెట్టి రైతుల ఇబ్బందులు తీర్చాలి.

అనర్హుల ఓట్లు కచ్చితంగా తొలగిస్తారు

ఇక స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) విషయానికొస్తే ఒక్కొక్కరికి రెండు లేదా మూడు చోట్ల ఓట్లు ఉంటే గుర్తించి తొలగిస్తారు. ముఖ్యంగా రోహింగ్యాల ఓట్లు కచ్చితంగా తొలగిస్తారు. 'సర్'పై రేవంత్‌రెడ్డి అనేక విమర్శలు చేస్తున్నారు. ఓట్ల ప్రక్షాళన మోదీ వచ్చి చేయరుగా.. రాష్ట్ర అధికారులే చేస్తారు. అయినా రేవంత్‌రెడ్డికి వారిపై విశ్వాసం లేదేమో. ఇటీవల ఒక సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ఓట్లు తొలగిస్తోందని సీఎం రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారు. 'సర్' విషయంలో కేంద్రం కుట్రలు చేయాలని చూస్తోందని ఒక భారాస నేత ఆరోపించారు. అదేంటో బయట పెట్టాలని నేను సవాల్ చేస్తున్నా. పెట్రోల్, డీజిల్‌పై అప్రజాస్వామికంగా ధరలు పెంచారని సీఎం రేవంత్ మాట్లాడుతున్నారు. కానీ ఇది కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్న అంశం కాదు. గతంలో అంతర్జాతీయంగా ముడిచమురు ధర తక్కువ ఉన్నప్పుడు ఎక్సైజ్ డ్యూటీని కేంద్రం తగ్గించింది. రాష్ట్రాలను కూడా వ్యాట్ తగ్గించాలని కోరింది. మోదీ విజ్ఞప్తితో అనేక రాష్ట్రాలు తగ్గించాయి కూడా. దేశంలోనే అత్యధికంగా వ్యాట్ విధిస్తోంది తెలంగాణలోనే" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బండి భగీరథ్ కేసుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు కిషన్‌రెడ్డి బదులిస్తూ.. ఈ కేసులో కేంద్రం ప్రమేయం ఉండదని అన్నారు. రాష్ట్ర పోలీసులకు సంబంధించిన విషయమని, వారే దర్యాప్తు చేసి ఏ విషయమైనా చర్యలు తీసుకునే అధికారం ఉంటుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# తిరుమల కొండల్లో పచ్చదనం.. అటవీ సంరక్షణలో



తిరుపతి: తిరుమల పుణ్యక్షేత్రం అనగానే శ్రీవారి దివ్యమంగళ స్వరూపంతో పాటు పచ్చని గిరులు కళ్లముందుకొస్తాయి. ఆ పవిత్ర శేషాచల కొండలు ఇప్పుడు పచ్చదనంతో మరింత కళకళలాడుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అటవీ విభాగం దశాబ్దాలుగా చేస్తున్న కృషితో ఈ ప్రాంతంలో అటవీ విస్తీర్ణం ఏకంగా 89.40 శాతానికి చేరింది. ఇటీవల విడుదలైన ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ నివేదిక (ఐఎస్ఎఫ్ఆర్) ప్రకారం అటవీ సంరక్షణలో టీటీడీ దేశంలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచింది. టీటీడీ పరిధిలోని 2,719 హెక్టార్ల అటవీ ప్రాంతంలో దాదాపు 2,431 హెక్టార్లు పచ్చదనంతో నిండి ఉండటం విశేషం. 1980 నుంచి టీటీడీ అటవీ విభాగం శేషాచల అరణ్య సంపద పరిరక్షణకు, పర్యావరణ సమతుల్యతకు పెద్దపీట వేస్తోంది. డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షణలో తిరుమల, తిరుపతిలలో రెండేసి చొప్పున మొత్తం నాలుగు ఫారెస్ట్ రేంజ్‌ల ద్వారా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అక్రమ కలప రవాణా, వన్యప్రాణుల వేటను అరికట్టేందుకు 24 గంటల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం గస్తీ కాస్తున్నాయి. అగ్నిప్రమాదాల నివారణకు ఏటా 26.5 లక్షల చదరపు మీటర్ల ఫైర్ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక బృందాలతో అప్రమత్తంగా ఉంటున్నారు. జీవ వైవిధ్య పరిరక్షణలో భాగంగా టీటీడీ ఓ కీలక కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. పర్యావరణానికి హాని కలిగించే విదేశీ జాతి అకేషియా చెట్లను తొలగించి, వాటి స్థానంలో 576 హెక్టార్ల విస్తీర్ణంలో గంధం, ఎర్రచందనం, ఉసిరి, నేరేడు వంటి స్థానిక జాతి మొక్కలను నాటుతున్నారు. ఇప్పటికే 22 హెక్టార్లలో ఈ పనులు పూర్తయ్యాయి. దీనికి అవసరమైన మొక్కలను టీటీడీయే తన నర్సరీలలో పెంచుతోంది.

టీటీడీ కృషితో పచ్చని వనమైన శేషాచలం

మానవ-వన్యప్రాణి ఘర్షణల నివారణకు, జంతువుల సంరక్షణకు కూడా టీటీడీ ప్రాధాన్యత ఇస్తోంది. వేసవిలో జంతువుల దాహార్తి తీర్చేందుకు నీటి గుంతలు ఏర్పాటు చేయడం, భక్తుల భద్రత కోసం స్నేక్ రెస్క్యూ బృందాలను అందుబాటులో ఉంచడం వంటి చర్యలు తీసుకుంటున్నారు. ఆలయ అవసరాలకు శ్రీగంధం, వంటచెరకు, దర్భ వంటివి సమకూర్చడంతో పాటు, తిరుమల-తిరుపతిలలో రహదారి డివైడర్లు, ఉద్యానవనాల సంరక్షణ బాధ్యతలను కూడా అటవీ విభాగమే చూసుకుంటోంది. ప్రస్తుతం పవిత్ర వనం, దివ్య ఔషధ వనం వంటి పలు ప్రాజెక్టులతో శేషాచల పచ్చదనాన్ని మరింత పెంచేందుకు టీటీడీ కృషి చేస్తోంది.

VIGNAN PATRIKA APTEL/2024/89102 విజ్ఞాన్ పత్రిక తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)



## జనసేన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు అధికారులు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కారం కు కృషి చేస్తాం - సైదాపురం మండలం జనసేన నాయకులు

నెల్లూరు జిల్లా, సైదాపురం మండలంలోని జనసేన పార్టీ నాయకులందరూ కలిసి గ్రీవెన్స్ లో తాహశీల్దార్ సుభద్రా కు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. తదుపరి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎంవి రామ్మోహన్ రెడ్డికి నీటి సమస్యలపై వినతిపత్రం అందరు అందజేశారు. పలు సమస్యలపై వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. జనసేన నాయకుడు రవీంద్రనాథ్ మాట్లాడుతూ మండలంలో ఏ విధమైన సమస్యలు ఉంటే మా దృష్టికి తెలిపితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దానికి మేము ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి రవీంద్రనాథ్, శ్రీనివాసులు చలపతి, ప్రసన్న కుమార్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

## భార్యపై హత్యాయత్నం కేసులో భర్త అరెస్ట్




**విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ఉయ్యూరు :** భార్య తలపై బండ రాయితో మోదీ హత్యాయత్నం చేసిన భర్తను పట్టణ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఉయ్యూరు పట్టణ పోలీస్ సీఐ టీవీ రామారావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలియజేశారు. పట్టణానికి చెందిన బొర్రా పుష్ప (35) బుర్ర సాంబయ్య (36) లకు సుమారు 15 సంవత్సరాల క్రితం వివాహం అయిందని, ఇద్దరికీ రెండో వివాహం కాగా ఇద్దరు మగ సంతానం ఉన్నారని, కొంతకాలంగా కుటుంబ కలహాలతో ఇద్దరు విడివిడిగా జీవిస్తున్నారని తెలిపారు. గతంలో బాధితురాలు తన భర్త వేధిస్తున్నాడంటూ పోలీసులు ఫిర్యాదు చేసిందని, ఆ కేసు కోర్టు పరిశీలనలో ఉందని చెప్పారు. విడిగా ఉంటున్నప్పటికీ భార్యపై అనుమానం పెంచుకున్న సాంబయ్య ఆదివారం తెల్లారుజామున 4 గంటల సమయంలో కాటూరు రోడ్డులో బాధితురాలను అడ్డగించి నడిరోడ్డుపై రాయితో ముఖం మరియు తలపై దాడి చేసి గాయాల గురిచేసాడని చెప్పారు. సమాచారం అందుకున్న వెంటనే గాయాల పాలయున్న పుష్పను ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో నిందితుడు సాంబయ్య ను సోమవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఆయన వివరించారు. కాగా సంఘటన జరిగిన సమయంలో ముద్దాయి చేతిలో ఎటువంటి ప్రమాదకరమైన ఆయుధం లేకపోయినప్పటికీ సంఘటన చూస్తున్న వారు ఎవరు బాధితురాలు రక్షించడానికి ముందుకు రాకపోవడం ప్రేక్షకులుగా నిలబడి వీడియోలు, ఫోటోలు తీయడం అమానవీయమని, మంచి సంప్రదాయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటి సంఘటన జరిగినప్పుడు ప్రజలు గట్టిగా కేకలు వేసి పదిమందిని కూడగట్టి సురక్షితమైన దూరంలో ఉంటూ ముద్దాయిని అడ్డుకునే ప్రయత్నం చేయాలని బాధితురాలను తప్పించటం, పోలీసులు సమాచారం ఇవ్వడం వంటి బాధ్యతమైన చర్యలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఫోటో విలేకరి సమావేశంలో మాట్లాడుతున్న సిఐ రామారావు

## ఉయ్యూరులో వార్డుల విభజన

**విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి ,ఉయ్యూరు :** ఉయ్యూరు పురపాలక సంఘం పరిధిలో గతంలో ఉన్న 20 వార్డులను పునర్విభజించి ప్రభుత్వ ఆదేశాల మేరకు 32 వార్డులుగా విడదీశామని కమిషనర్ ఎం. సుభాష్ చంద్రబోస్ తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా మున్సిపల్ శాఖ డైరెక్టర్, కమిషనరు ఆదేశాల మేరకు పునర్విభజన జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. డోర్, సర్వే నంబర్ల వారీగా వార్డు హద్దులు, ఓటర్ల సంఖ్య, నిర్ణీత నమూనాలో పొందుపర్చి శనివారం విడుదల చేశారని చెప్పారు. అలాగే ఆయా జాబితా, వార్డుల నమూనాలను పట్టణంలోని సచివాలయాలు, ప్రభుత్వ, పురపాలక సంఘం కార్యాలయాల్లోని నోటీసు బోర్డులో ఉంచామన్నారు. ఈ డ్రాఫ్ట్ ప్రతిపాదనలపై ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలున్నా సోమవారం నుంచి ఏడు రోజుల లోపు కమిషనరుకు లిఖిత పూర్వకంగా తెలియచేయాలని సూచించారు.

## కూటమి ప్రభుత్వం బూటకపు పాలన...

చంద్రబాబు అంతా డ్రామాలే....

పెరిగిన పెట్రోల్ ధరలు తగ్గించాలి.....

రిక్షా నడిపి నిరసన తెలిపిన వైసీపీ నేతలు.....






**నెల్లూరు సిటీ.. మే 18/(విజ్ఞాన్ ప్రతి నిది )....:** పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు నగరం లో వైసీపీ నాయకులు వినూత్న నిరసన తెలిపారు...బార్కస్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు... ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి చంద్రబాబు నాయుడు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచబోమని స్థానిక ట్యాక్స్ తగ్గిస్తానని అన్నీ అబద్దాలు చేపి అధికారం లోకి వచ్చారాని విమర్శలు చేశారు... ప్రజలను ఇందనం పొదుపు చేయమనడం ఆయనేమో హాయిగా ఏసీ కార్లో తిరగడం ఎంత వరకు న్యాయ మని ప్రశ్నించారు. చంద్రబాబు పాలన మద్యం మయం.... ఎమ్మెల్సి చంద్ర శేఖర్ రెడ్డి...... ప్రజలు అనేక ఇబందులు పడుతుంటే ఏమి పట్టించుకోకుండా పాలన గురించి గాలి లోకి వదిలేసారని విమర్శలు చేశారు ఎమ్మెల్సి పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి రాష్టంలో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరుతున్నాయని నిత్యావసర వస్తువులు గ్యాస్ పెట్రోల్ డిజల్ ధరలు పెరిగితే ఇక ప్రతి వస్తువు ధరలు పెరుగుతాయని అన్నారు.... ముఖ్య మంత్రి ఇచ్చిన హామీలు ఇప్పటికి సక్రమంగా అమలు చేయలేదని మండిపడ్డారు... ఈ కార్యక్రమం లో కొండ్రేడ్డి రంగా రెడ్డి వేలూరు మహేష్,కామాక్షి, సాహితి, తదితరులు పాలొగొన్నారు...

## భూ సంస్కరణలు

పంచ భూతాలు జీవకోటి
మనుగడలు ఎంతో ఆధారం
పరిమితంగా ఉండే భూమి మీద
ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది
మనుషులు జీవిస్తున్నారు
మనుషుల తోపాటు ఎన్నోరకాల
పశు పక్ష్యాదులు జీవిస్తున్నాయి
భూమిని వ్యవసాయ యోగ్యంగా
చేసుకొని పంటలు పండిస్తే
లోకకళ్యాణం జరుగుతుంది
భూ సంస్కరణలు చేసినా
భూదానం చేసినా
పేదవారు అనుభవించేటట్లు
చట్టం కట్టుదిట్టంగా అనుకరిస్తేనే
భూసంస్కరణలు విజయవంతం
కావడం అంత సులభం కాదు
ఈ దేశంలో ప్రతి ఒక్కరికి
ఉండడానికి సొంత ఇల్లు
వ్యవసాయానికి కొంత పొలం
ఉండడం ఎంతో అవసరం.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385



## అంతరించిపోతున్న పంట పొలాలు - ప్లాట్లుగా మారి బీడు వాడుతున్న పొలాలు - పచ్చదనం కోల్పోతున్న పల్లెలు

రియల్ టర్ల మాయాజాలంలో గ్రామాల్లో సైతం కోట్లు పలుకుతున్న ధరలు

ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న వెంచర్లు

అదృశ్యం అవుతున్న పంట కాలువలు చెరువులు ప్రభుత్వ భూములు

అచేతనంగా నిలిచిన ప్రభుత్వ అధికారులు





**విజ్ఞాన్ దినపత్రిక కృష్ణా జిల్లా ప్రతినిధి , ఉయ్యూరు :** ఉయ్యూరు పట్టణ, పరిసర గ్రామాల పరిధిలో రియల్ వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు రియాల్టర్లు సృష్టించే మాయాజాలం నేపథ్యంలో పంట పొలాలు కనుమరుగై పల్లె పచ్చదనం దూరం అవుతోంది. మళ్లీ వస్తామో రామో అనే మీమాంసతో భూస్వాములు తమ ఎకరాలను వెంచర్లుగా రియల్ టర్లకు అమ్మేస్తున్నారు ఆయనకాడికి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ భూముల పంట భూములు కావటం కావటం వీటిని వెంచర్లుగా మార్చటానికి అవసరమయ్యే ప్రభుత్వ అనుమతులన్నీ క్షణాల్లో సృష్టించటం జరుగుతోందని ఫలితంగా పచ్చటిపొలాలతో కలిసిందే గ్రామాలు కాంక్రీట్ జంగిల్ గా మారుతున్నాయని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పరిశీలనలు అనుమతులకు సంబంధించిన లావాదేవీలు ఏమి జరుగుతున్నాయో వందల ఎకరాల్లో సృష్టించబడుతున్న ఈ వెంచర్లకు గంటల వ్యవధిలో అనుమతులు ఎలా వస్తున్నాయో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అనుమతులు లేని వెంచర్లంటూ తర్వాత గగ్గోలు పెట్టి కొనుక్కున్న వారికి ఇబ్బందులు కల్పించే అధికారులు ప్రస్తుతం సౌజన్య చూస్తున్నారు. ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధి పాటు పొరుగున ఉన్న గండిగుంట, కడవకొల్లు, ఆకునూరు, గురజాడ, తాడంకి, మంటాడ గ్రామాల పరిధిలో రోజుకో కొత్తవెంచర్ వెలుస్తూ వందలాది ఎకరాలు ప్లాట్లుగా మారుతున్నాయి. నిన్న మొన్నటివరకు ఎకరం 20 నుంచి 25 లక్షల లోపు ధర ఉన్న పొలాలు ఇప్పుడు కోటి నుంచి మూడు కోట్ల రూపాయలకుపైగా పలుకు తున్నాయి. పొరుగు గ్రామాల్లో పంటలు పండే పొలాల ధరలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్ల రూపాయలకు కొనుగోలు చేస్తుంటే రైతులు పొలాలను అమ్ముకునేందుకు ముందుకు వస్తున్నా రు. వర్షాకాలంలో ముంపుబారిన పడే పొలాలను సైతం కోట్ల రూపాయలకు కొనుగోలు చేసి ప్లాట్లుగా చేసి రోడ్లు వేసి ముస్తాబు చేయడమే కాక అండర్ గ్రౌండ్ డ్రెయినేజి, అండర్ గ్రౌండ్ కేబుల్ వేస్తామని చెప్పి ప్లాట్లు కొనేవారిని పొరుగు ప్రాంతాల నుంచి కార్లలో తీసుకువచ్చి చూపిస్తున్నారు. అదిగో రాజధాని అమరావతి, ఇదిగో బందరు పోర్టు, పక్కనుంచే ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్లు వస్తున్నా యని చెపుతూ, మచిలీపట్నం విజయవాడ హైవే మన వెంచరు అల్లంత దగ్గరలో ఉందని కొనుగోలు దారులకు గేలం వేస్తున్నారు. ఉయ్యూరు, గండి గుంట, ఆకునూరు, గురజాడ పరిధిలో రెండు దశాబ్దాల క్రితం హైవే దగ్గర పంటపొలాల్లో వేసిన వెంచర్లలో ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా లేకుండా ఖాళీగా ఉండి గడ్డి, పొదలు పెరిగి బీడుభూముల్లా కన్పిస్తుండగా ఊరికి దూరంగా వందల ఎకరాల్లో వేసిన వెంచర్లు ఖాళీగా ఉన్నాయి. గండిగుంట, ఆకునూరు, వీరవల్లి, కడవ కొల్లు పరిధిలో డొంక రోడ్లలో ప్రధాన రహదారులకు దూరాన ఉన్న పొలాలు కొనుగోలు చేసి పాట్లుగా మారుస్తున్నారు. హైవేకు రెండు కిలో మీటర్లకు పైగా దూరంగా ఉన్న పొలాల్లో సైతం పాట్లు వేసి అదిగో హైవే అని చూపించి సెంటు పది లక్షలకు పైగా చెబుతు న్నారు. సీఆర్డీఏ అప్రూవల్ ఉందని చూపిస్తూ అధిక ధరకు అమ్ముకుంటున్నారు. దిగువన ఉన్న పొలాలకు సాగునీరందించే కాల్వలు, బోదె లు పూడ్చి ప్లాట్లు వేస్తున్న నేపథ్యంలో దిగువ పొలాల యజమానులు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకోక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు సంబంధిత శాఖల అధికారులు ఈ వెంచర్ల అనుమతులపై స్పష్టతనివ్వాలని ఆయా గ్రామపంచాయతీలో దీనికి సంబంధించి అభ్యంతరాలు ఉంటే వెల్లడించాలని సామాన్యులు కోరుతున్నారు. కాలువలు డ్రెన్లు వంటి సాగునీటి అవసరాలు పోర్చటం నేరమని కోర్టులు ఆదేశాలు ఉన్నాయని సామాన్యులను బెదిరించే రెవెన్యూ అధికారులు యదేచ్ఛగా వెంచర్ల నిర్మాణం జరుగుతున్న నోరు మెదపరేంటని వారు ప్రశ్నిస్తున్నారు. వెంచర్ల ఏర్పాటులో భాగంగా ఆ కాలనీవాసులు అవసరాలను నిమిత్తం మినహాయించాల్సిన 20 శాతం భూములు మినహాయిస్తున్నారా లేదా వాటిని కూడా రిజిస్ట్రేషన్ చేస్తున్నారా గతంలో ఈ ప్రాంతంలో సంచలమైన ఓ ప్రజా ప్రతినిధి కామన్ సైట్ల రిజిస్ట్రేషన్ వ్యవహారం పునరావతమవుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

గండిగుంట పరిధి పొలాల్లో వెలసిన వెంచర్

## సైదాపురం-దేగపూడి డబుల్ రోడ్డు పనులు, ఇనామ్ భూముల రైతుల సమస్యలపై అధికారులకు జనసైనికుల వినతి





**సైదాపురం,విజ్ఞాన్ దిన పత్రిక రిపోర్టర్ మే 18 :** నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలోని ఇనామ్ అబాలిష్ భూములకు సంబంధించి రైతులకు పట్టాపాసు పుస్తకాలు అందించాలని, అలాగే సైదాపురం – దేగపూడి డబుల్ రోడ్డు పనులను పటిష్టంగా చేపట్టాలని ,అలాగే రాగన రామాపురం లో విద్యుత్తు దీపాలు ఎస్ టి కాలని నీటి సరఫరా సమస్యపై పరిష్కారం కోరుతూ స్థానిక జనసైనికులు చింతలపల్లి రవీంద్రనాథ్, గునసాని శ్రీనివాసులు, ఎలికం చలపతి, ఊస ప్రసన్న కుమార్ తదితరులు ఆధ్వర్యంలో తహశీల్దార్ సుభద్ర , ఎంపిడిఓ రామ్మోహన్ రెడ్డి లకు గ్రీవెన్స్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చింతలపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన భరోసాతో పార్టీలో సరికొత్త ఆశలు చిగురించాయని, కూటమితో కలిసి మండల అభివృద్ధికి, జనసేన బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం 9490082670 నంబరును సంప్రదించాలని కోరిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అడసనపల్లి భార్గవ్, అబ్దుల్ రెహమాన్, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై గుద్దుడే గుద్దుడు.. కావలి వైయస్ఆర్ సీపీ వినూత్న నిరసన...

భారీ జన సమీకరణతో విజయవంతమైన నిరసన కార్యక్రమం




**కావలి విజ్ఞాన పత్రిక రిపోర్టర్ :** పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ కావలి పట్టణంలోని వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో గుద్దుడే గుద్దుడు పేరుతో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కూటమి నాయకులు సాధ్యంకాని హామీలను ఇచ్చి, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. నాడు పాదయాత్రలో నారా లోకేష్ మాట్లాడుతూ.. దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, తాము అధికారంలోకి రాగానే చంద్రబాబుతో మాట్లాడి ధరలు తగ్గిస్తామని, నిత్యావసరాలను అందుబాటులోకి తెస్తామని ప్రగల్భాలు పలికారు. కానీ నేడు రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర రూ. 112 నుండి రూ. 113 పైగా పలుకుతోంది. దేశంలోనే అత్యధిక ధరలు ఇక్కడ ఉండటం ఎవరి అసమర్థతో కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. ధరల విపరీత పెంపు వల్ల ప్రతి గృహిణి, రైతు, వ్యాపారి, కార్మికుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైస్సార్సీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసిందని, ఈ మోసాన్ని, వెన్నుపోటును ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించి, సామాన్యుడి జీవన విధానాన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో వైయస్సార్సీపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నిషాన్.. నిషాన్ ను ఊరేగింపుగా తీసుకు వస్తున్న మత గురువులు..





గూడూరు: గూడూరు పట్టణంలోని హజరత్ సయ్యద్ హాషిం హుస్సేని రహమతుల్లా అలై వారి దర్గాలో అత్యంత భక్తిశ్రద్ధలతో బుధవారం రాత్రి నిషాన్ కార్యక్రమం జరిగింది ముందుగా ఫకీర్ల మేళ తాళాలతో జరబు విన్యాసాలతో దర్గా అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్ ఇంటి వద్ద నుండి రియాజ్ అహ్మద్ చిన్న తమ్ముడు షేక్ హాఫీజ్ అహ్మద్ నిషాన్ జెండాను ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చి మత గురువు పెద్ద ముజావర్ మగ్దూమ్ అలీ షా చిష్టి వుల్ ఖాదరి ప్రత్యేక ప్రార్థనలతో నిషాన్ ను ఆవిష్కరించారు అనంతరం హజరత్ వారికి పూల దుప్పట్లు సమర్పించి హజరత్ వారి సమాధి వద్ద సలాములు జరిపి ప్రత్యేక ప్రార్థనలు జరిపినారు అనంతరం దర్గా ఆవరణములో దర్గా ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్ లు మాట్లాడుతూ దర్గా ప్రాముఖ్యత గురించి దర్గా అభివృద్ధి గురించి తెలిపారు మతసామరస్యానికి ప్రతీక దర్గాలు అని భారతదేశం లో వున్న ప్రతి ఒక్కరు కుల మతాలకు అతీతంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఒకరి ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ జీవనం సాగించే గొప్ప దేశం భారతదేశం అని ఈ దేశంలో పుట్టినందుకు గర్వపడుతున్నామని అన్నారు మే 23 వ తేది గంధమహోత్సవం జరగనుందని కావున భక్తులందరు గంధమహోత్సవం లో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమం లో దర్గా వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్,హాఫీజ్ అహ్మద్, మొహమ్మద్ మగ్దూమ్, ఇలియాజ్ అహ్మద్,హాఫీజ్ అహ్మద్ దర్గా కమిటీ సభ్యులు షానవాజ్,యస్దాని భాష, షబ్బీర్,సందాని,గోల్డెన్ గౌస్, సైదులు, మతగురువులు దిల్దార్ అలీ షా బాసిత్ , మస్తాన్ ఖాదరి,మజహర్ అలీ షా, కరిముల్లా షా,నూర్ అలీ షా బాబు,గౌస్ బాషా, హైదర్ అలీ అబ్దుల్లా, జమీర్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై భారం మోపడం సరికాదు

- పెట్రోలు డీజిల్ ధరలు తగ్గిస్తామని మరోసారి ప్రజలను మోసం చేశారు.
- ప్రశ్నిస్తానన్న గొంతు ఇప్పుడు ఏమైంది.
- పెట్రోల్ డీజిల్ పెంపకంపై డక్కిలి లో కదం తొక్కిన వైఎస్ఆర్సిపి నేతలు అభిమానులు.
- డక్కిలి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీజిల్ పెట్రోల్ రేట్లు తగ్గిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి మళ్లీ రేట్లు పెంచి ప్రజలను మరోసారి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మోసం చేసిందంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు ధ్వజమెత్తారు. నియోజకవర్గ పరిధిలోని డక్కిలి మండలంలో పెట్రోల్ డీజిల్ పెంపకంపై నిరసన వ్యక్తం చేస్తూ వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తల, జనసందోహాల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరలు తగ్గిస్తామని చెప్పి ప్రస్తుతం పెట్రోల్ డీజిల్ రేట్లు ను పెంచడం ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విరుద్ధంగా తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా ప్రజా వ్యతిరేక చర్యని ఆరోపించారు. దీంతో రైతులకు వ్యవసాయ ఖర్చులు పెరగడంతో పాటు ఆటో క్యాబ్ లారీ డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతీస్తుందని ఆరోపించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని సూచించారు. ఇంధనం పై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న అదనపు పనులను పున సమీకరించాలని ఆరోపించారు. ఇంధనం రేట్లు తగ్గించడం వదిలేసి ఇంధనం పొదుపుగా చేయాలంటూ అధికార పార్టీ నేతలు ఫోటోలకు భోజనం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమ కోసం ప్రజా గొంతునై ప్రశ్నిస్తానంటున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏమయ్యారని ఆరోపించారు. సంపద సృష్టించి రాష్ట్ర అభివృద్ధి చేస్తున్న చంద్రబాబు శ్రీకాకుళంలో మూడవ బిడ్డకి 30000 నాలుగో బిడ్డకి 40000 డబ్బులు ఇస్తామని హామీలే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుత ప్రజలకు ఇచ్చిన హామీలను సక్రమంగా నెరవేస్తే అదే 10,000 అని ప్రజలు ఆరోపిస్తున్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైయస్ఆర్సీపీ ప్రభుత్వానికి అధికారం చేపట్టినందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని కూటమి చంద్రబాబు నాయుడు మోసపు మాటలు వినే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## శ్రీ సరస్వతి విద్యాసంస్థల నీట్ మరియు ఐఐటి క్యాంపస్ నూతన ప్రారంభం...





**ఒంగోలు మే 18 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** ప్రకాశం జిల్లా ఒంగోలులో శ్రీ సరస్వతి విద్య సంస్థల వారు నీటి మరియు ఐఐటి క్యాంపస్ ను నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్,పి డి సి సి బ్యాంక్ చైర్మన్ డా" కామేపల్లి సీతారామయ్య , పాల్గొన్నారు.అనంతరం వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంగోలు మరియు పరిసర ప్రాంత విద్యార్థులు ఇంటర్ అయిపోయి మెడిసిన్ మరియు ఇంజనీరింగ్ చదువుకోవాలి అనుకున్న వారికి అందుబాటులో శ్రీ సరస్వతి విద్యాసంస్థల వారు నీట్ మరియు ఐఐటి క్యాంపస్ ను తీసుకురావటం ఆనందంగా ఉందని.ఆసక్తిగల విద్యార్థులకు ఇది ఒక చక్కని అవకాశం అని ఎక్కడో దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతూ చదువుకోవాల్సిన అవసరం లేదని ఇప్పుడు మన ఒంగోలులో నీట్ కోచింగ్ సెంటర్ అందుబాటులో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి మరియు వారి కుమారులు మరియు కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు అండగా 327 యూనియన్...






**ఒంగోలు మే 18 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** సోమవారం 18/05/2026 స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రం, ఒంగోలు నందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 327 యూనియన్ ఏపీసీపీడీసీల్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం ఏపీసీపీడీసీల్ అధ్యక్షులు బెల్లంకొండ సురేష్ అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎం వీ. రాఘవ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి ప్రసంగిస్తు విద్యుత్ ఉద్యోగులకు సత్వారమే పి ఆర్ సి కమిటీని నియమించి పి ఆర్ సి అమలు చేయాలని, జేఎల్ఎం జి ఆర్. 2 లను 18/10/2025 నుంచి రెగ్యులరైస్ చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, 31/08/2024 వరకు నియమింపబడిన విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అన్లిమిటెడ్ మెడికల్ సౌకర్యం కల్పించాలని, విద్యుత్ యాజమాన్యాన్ని డిమాండ్ చేయటం జరిగింది. అలాగే విద్యుత్ ఉద్యోగులకు ఎల్లప్పుడూ 327 యూనియన్ అండగా ఉంటుందని తెలియచేసారు.విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చినప్పుడు అన్ని సంఘాలు వ్యతిరేకించినప్పటికీ ఒక 327 మాత్రమే బలపరిచి అమలు చేసిందని అందువలనే మన సంఘానికి అంత ఘనత ఉందని వారు తెలిపారు. ఎలక్ట్రిసిటీ స్టేట్ ఎంప్లాయిస్ యూనియన్ 327 ఐఎన్టీయూసీ అనుబంధ సంస్థ ఉద్యోగులకు ఎప్పుడు అండగా ఉంటుందని ఎప్పటికప్పుడు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ సీపీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు బెల్లంకొండ సురేష్, ఐ ఎన్ టి సి నాయకులు విసాక్రాంతి కుమార్, ఒంగోలు అధ్యక్షులు బీవీల్. ప్రసాద్,కార్యదర్శి గడ్డం శ్రీనివాసరావు, రవిశంకర్, ఏడుకొండలు, అల్లూరయ్య సురేష్ కుమార్ పి. లక్ష్మీనారాయణ, ఒంగోలు డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు కండ్లగుంట వెంకట రవి, , పి వెంకట్రావు , మోహన్, రమణ రెడ్డి జిల్లా నాయకులు తో పాటుగా గుంటూరు కృష్ణ బాపట్ల మార్కాపురం జిల్లాలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజబాబు ని దళిత సేవా ఫౌండేషన్ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానించిన దళిసేవా ఫౌండేషన్ ప్రకాశం జిల్లా కమిటీ....



**ఒంగోలు మే 18 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో:** దళిత సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతలపాలెం యలమందబాబు ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, దళిత సేవా ఫౌండేషన్ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు అత్యాల గంగయ్య, దళిత సేవా ఫౌండేషన్ గౌరవ సలహాదారులు వేమా చిన్న కోటేశ్వరరావు, దళిత సేవా ఫౌండేషన్ అధికార ప్రతినిధి ఇంకొల్లు అనిల్, దళిత సేవా ఫౌండేషన్ ట్రజరర్ బచ్చలకూరపాటి ప్రకాష్, దళిత సేవా ఫౌండేషన్ కార్యదర్శి సభావత్ రమేష్ నాయక్, దళిత సేవా ఫౌండేషన్ సోషల్ మీడియా కో కన్వీనర్ దాసరి కృష్ణ, దళిత సేవా ఫౌండేషన్ కార్యదర్శి గుంజా శ్రీదేవి, కో- ఆర్డినేటర్ మండాది అంజయ్య,దళిత సేవా ఫౌండేషన్ ప్రతినిధి కరుణాకర్,దళిత సేవా ఫౌండేషన్ కార్యదర్శి యాచవరపు మోహన్,దళిత సేవా ఫౌండేషన్ ప్రతినిధి బల్లికురవ సుబ్బయ్య,గౌరవ సలహాదారులు జంగ్రాజూపల్లి ఇజ్రాయేలు తదితరులు ప్రకాశం జిల్లా మేజిస్ట్రేట్ మరియు కలెక్టర్ పి.రాజబాబు ని మర్యాద పూర్వకంగా కలసి ఈ నెల 29వ తేదీన చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెం గ్రామంలో జరగనున్న దళిత సేవా ఫౌండేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని పాంప్లెట్ ఇచ్చి ఆహ్వానించడం జరిగింది.

## రాష్ట్రంలో పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి....

**మాజీ శాసనసభ్యులు, అన్నా రాంబాబు డిమాండ్.**

**ప్రజలపై పడుతున్న అదనపు భారాన్ని తొలగించాలి.**



**మార్కాపురం మే 18 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో:** రాష్ట్రంలో పెంచిన పెట్రోలు,డీజిల్ ధరలను వెంటనే తగ్గించి ప్రజలపై పడుతున్న అదనపు భారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు గిద్దలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , డిమాండ్ చేస్తూ సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత ,కి వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి వినతిపత్రం అందచేశారు.ముందుగా మార్కాపురం గడియారం స్తంభం సెంటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు వైసీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు కలిసి భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు , మాట్లాడుతూ పెంచిన పెట్రోలు,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని,ఇంధనాలపై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న అదనపు పన్నులను పునఃసమీక్షించాలిని,ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని,ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,రైతులు,ఆటోకార్మికులు,రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.ధర పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై పడుతున్నభారాన్ని తగ్గించే చర్యలుచేపట్టాలని సూచించారు.ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని మేం డిమాండ్ చేస్తున్నామన్నారు.లేని పక్షంలో ప్రజల తరఫున మరింత విస్తృత స్థాయిలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.ప్రజలపై పడుతున్న అదనపు భారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ చంద్రబాబు తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలని మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు,విద్యుత్చార్జీలు,రవాణా ఖర్చులు పెరిగి సామాన్య మరియు మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సమయంలో ఇంధన ధరల పెంపు ప్రజలపై మరింత భారంగా మారిందన్నారు.ఈ కార్యక్రమం లో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీమంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి....



**తాడేపల్లి మే 18 విజ్ఞాన్ పత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో :** ఈరోజు రాష్ట్ర సచివాలయంలో మొదటి బ్లాక్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మాజీ మంత్రి మరియు జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, రాజకీయ పరిస్థితులు మరియు భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం.కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేయాల్సిన అవసరంపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిసింది. అలాగే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడం, కార్యకర్తలకు మరింత ప్రాధాన్యత కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచడం వంటి అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం.రానున్న రాజకీయ పరిణామాలు, స్థానిక సంస్థల ఎన్నికలు, కూటమి బలోపేతం మరియు ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే అంశాలపై కీలక చర్చలు జరిగినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ భేటీ రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

## విడవలూరు లో దిగ్విజయంగా విపిఆర్ నేత్ర

**- షుమారు 7273 మంది కి కంటి పరీక్షలు**

**-4273 మందికి కళ్ల జోళ్లు పంపిణీ**



సేవా పరమావదిగా భావించే నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ ,కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గ్రామాలలో కంటి చూపు తో ఇబ్బందులు పడే పేదల కోసం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్నవిపిఆర్ నేత్ర వైద్యశిబిరాలు కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం లో నెలరోజులపాటు నిర్వహించారు .. విపీఆర్ నేత్ర వైద్యశిబిరాలు సోమవారం తో మండలం లో గల 15 గ్రామ పంచాయతీలలో దిగ్విజయంగా పూర్తి చేశారు....మండలంలోని ఆలూరు పేటలో మొదలు పెట్టి మండల కేంద్రమైన విడవలూరు చివరగా నిర్వహించారు..మండలంలో 22 విపీఆర్ నేత్ర వైద్యశిబిరాలు నిర్వహించారు..ఈ శిబిరాలలో 7273 పేదలకు కంటి పరీక్షలు నిర్వహించారు..అవసరమైన 4273 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు..పేదల పట్ల వీపీఆర్ దంపతులు సేవా భావానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...

# భారత్-స్వీడన్ బంధంలో సరికొత్త అధ్యాయం..

# వ్యూహాత్మక భాగస్వామ్యంగా బలోపేతం.. ప్రధాని మోదీ హర్షం!



భారత్, స్వీడన్ దేశాల మధ్య బంధాన్ని సరికొత్త స్థాయికి పెంచుతూ 'వ్యూహాత్మక భాగస్వామ్యం' గా మార్చడం జరిగింది. జాయింట్ ఇన్నోవేషన్ పార్ట్‌నర్‌షిప్ 2.0: శాస్త్ర సాంకేతిక రంగాలలో పరస్పర సహకారాన్ని మరింత పటిష్టం చేయడానికి 'జాయింట్ ఇన్నోవేషన్..ప్రధాని నరేంద్ర మోదీ స్వీడన్ పర్యటన అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు సరికొత్త దిశను, మరింత వేగాన్ని అందించేలా పలు కీలక నిర్ణయాలతో ముగిసిందని ప్రధాని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా పంచుకున్నారు. ఈ పర్యటనలో జరిగిన చర్చలు అత్యంత ఫలప్రదంగా సాగాయని, భారత్-స్వీడన్ సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. పర్యటనలోని ప్రధాన అంశాలు: వ్యూహాత్మక భాగస్వామ్యం: భారత్, స్వీడన్ దేశాల మధ్య బంధాన్ని సరికొత్త స్థాయికి పెంచుతూ 'వ్యూహాత్మక భాగస్వామ్యం' గా మార్చడం జరిగింది. జాయింట్ ఇన్నోవేషన్ పార్ట్‌నర్‌షిప్ 2.0: శాస్త్ర సాంకేతిక రంగాలలో పరస్పర సహకారాన్ని మరింత పటిష్టం చేయడానికి 'జాయింట్ ఇన్నోవేషన్ పార్ట్‌నర్‌షిప్ 2.0' ను అధికారికంగా ప్రారంభించారు. టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారిడార్: సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సు రంగాలలో నూతన ఆవిష్కరణల కోసం "ఇండియా-స్వీడన్ టెక్నాలజీ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారిడార్" కు శ్రీకారం చుట్టారు.రెట్టింపు వాణిజ్య లక్ష్యం: రాబోయే ఐదేళ్లలో ఇరు దేశాల మధ్య జరిగే ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. ఈ సందర్భంగా స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టెర్సన్ తో పాటు స్వీడన్ ప్రభుత్వం, అక్కడి ప్రజలు తమపై చూపిన ఆదరాభిమానాలకు, స్నేహపూర్వక వాతావరణానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏపీలోని వారికి అదిరిపోయే గుడ్ న్యూస్.. ఖాతాల్లో రూ.20 వేలు జమ.. ఎప్పుడంటే



ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి శుభవార్త చెప్పింది. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద 1.30 లక్షలకుపైగా కుటుంబాల ఖాతాల్లో రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం జమ చేయనుంది. వేట నిషేధ కాలంలో జీవనోపాధి ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకారులకు ఈ సాయం అందించనున్నారు. నెల్లూరు జిల్లా తుమ్మలపెంటలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నిధులను విడుదల చేయనున్నారు.అమరావతి, మే 18 : ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యకారుల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. వేట నిషేధ కాలంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా మత్స్యకారులను ఆదుకునేందుకు అమలు చేస్తోన్న 'మత్స్యకారుల సేవలో' పథకం కింద వరుసగా రెండో ఏడాది ఆర్థిక సాయం అందించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మత్స్యకారుల ఖాతాల్లో జమ చేయనుంది. నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు విడుదల చేయనున్నారు. ప్రతీ ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు... 61 రోజుల పాటు సముద్రంలో చేపలు పిల్లలు పెట్టే సమయంలో వేటకు విరామం ఉంటుంది. ఈ సమయంలో మత్స్యకారుల జీవనానికి ఇబ్బంది లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది.

రెండేళ్లలోనే రూ.505 కోట్ల సాయం..

వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థికసాయం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చింది. హామీ ఇచ్చినట్టుగానే గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్లు సాయం అందించగా... ఈ ఏడాది 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయాన్ని ఇస్తోంది. ఈ ఏడాది లబ్ధిదారు కుటుంబాల సంఖ్య కూడా పెరిగింది. రెండేళ్లలోనే మత్స్యకారుల కుటుంబాలకు వేట నిషేధ సమయంలో రూ.505 కోట్లను సాయంగా అందించింది. గత ప్రభుత్వం మత్స్యకారులకు కేవలం రూ.10 వేల సాయాన్ని మాత్రమే అందించింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ బలహీన వర్గాల సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ సాయాన్ని రూ.20,000 పెంచుతూ ప్రజా ప్రభుత్వం బాసటగా నిలిచింది. వరుసగా రెండో ఏడాది ఇవ్వడంతో పాటు లబ్ధిదారుల సంఖ్యను పెంచి నిధులు విడుదల చేయడం ద్వారా మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధి స్పష్టమవుతోంది.

సకాలంలో పరిహారం... కుటుంబాలకు సహకారం

వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వేట సమయంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు పరిహారం సకాలంలోనే అందిస్తోంది. 2024-25లో 63 క్లెయిమ్స్‌కు రూ.3.15 కోట్లు, 2025-26లో 113 పెండింగ్ క్లెయిమ్స్‌కు రూ.5.65 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. అంతేకాకుండా వారి ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం సీవీడ్ సాగును ప్రోత్సహిస్తోంది.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 09.30 గంటలకు అమరావతి క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి 10.30 గంటలకు కావలి మండలం తుమ్మలపెంటకు చేరుకుంటారు. 10.45 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. నిధులు విడుదల చేస్తారు. మధ్యాహ్నం 01.15 గంటలకు గ్రామంలోని మత్స్యకార కుటుంబాలతో భేటీ అవుతారు. 2 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 04.45 గంటలకు తిరిగి అమరావతికి చేరుకుంటారు.

## నెల్లూరులో హైటెక్ 'మిస్ట్ మిషన్'

**మల్టీ పర్పస్ కోసం కార్పొరేషన్ కి మిస్ట్ మిషన్**

**నగరాన్ని చల్లబరిచే సరికొత్త సాంకేతికత.**

**మిస్ట్ మిషన్ పనితీరుపై మంత్రి నారాయణ సంతృప్తి**



నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పచ్చదనం తో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం అత్యాధునిక సాంకేతికతతో కూడిన 'మిస్ట్ మిషన్' రంగంలోకి దిగింది. నగరంలోని 14వ డివిజన్ ఏసీ నగర్ మల్లెల సంజీవయ్య ప్రాంగణంలో ఈ బహుళ ప్రయోజన మిషన్ పనితీరును రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిస్ట్ మిషన్ ద్వారా రోడ్డు డివైడర్ల మధ్య ఉన్న మొక్కలపైకి అత్యంత వేగంగా నీటి తుంపర్లను విరజిమ్మి, వాటిపై పేరుకుపోయిన దుమ్ము, ధూళిని పూర్తిగా వదిలించవచ్చన్నారు. దీనివల్ల మొక్కలు పచ్చగా, కళకళలాడుతూ ఎదుగుతాయని తెలిపారు. కేవలం మొక్కలకు జీవజలాన్ని అందించడమే కాకుండా, నగర రోడ్లను శుభ్రం చేయడానికి, వేసవిలో గాలిలోని వేడిశాతాన్ని తగ్గించి చల్లబరచడానికి ఈ యంత్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వీటన్నింటితో పాటు నగరంలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, తక్షణమే నీటిని వెదజల్లి మంటలను అదుపు చేసే ప్రత్యేక అత్యవసర సౌకర్యం కూడా ఈ మిషన్‌లో ఉందన్నారు.నగరవ్యాప్తంగా ఇలాంటి అత్యాధునిక సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించబోతున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాతా అశోక్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,అడిషనల్ కమీషనర్ హిమబిందు,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్,కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు,టీడీపీ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విజయవంతంగా అమలు చేశాం

మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా "మత్స్యకార సేవలో" పథకం ప్రారంభించనున్న సీఎం

తుమ్మలపెంట నుంచి ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి రూ.20వేలు జమ చేయనున్న ముఖ్యమంత్రిలి

రాష్ట్రవ్యాప్తంగా 1,30,796మంది మత్స్యకారులకు రూ.261 కోట్ల నగదు జమచేయనున్న సీఎం

జిల్లాలో 11,644మంది మత్స్యకారులకు రూ.23 కోట్లు లబ్ధి

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

తుమ్మలపెంటలో సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి



కావలి, మే 18 : ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి మత్స్యకారులకు ప్రభుత్వం అండగా వుంటుందనే భరోసా కల్పిస్తూ మత్స్యకారుల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు నెల్లూరుజిల్లా తుమ్మలపెంట నుంచి లాంఛనంగా ప్రారంభిస్తున్నారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం తుమ్మలపెంటలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి మంత్రి ఆనం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూడా సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్‌సిక్స్ పథకాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలుచేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సముద్రంలో చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారుల జీవనోపాధికి భరోసా కల్పించేందుకు 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందన్న మంత్రి, గతంలో రూ.10వేలు ఇస్తున్న ఈ ఆర్థికసాయాన్ని రెట్టింపు చేసి రూ.20 వేలు చొప్పున ఒక్కొక్క కుటుంబానికి సీఎం అందిస్తున్నట్లు చెప్పారు.ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1,30,796మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ.20వేలు చొప్పున మొత్తం రూ.261 కోట్ల నగదును సీఎం మత్స్యకారుల ఖాతాలకు జమచేయనున్నారు. జిల్లాలో 11,644మంది లబ్ధిదారులకు రూ.28 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది. రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నప్పటికి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పొదుపు చర్యలు పాటిస్తూ బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

## అందిన ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిష్కరించాలి..

**ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం ఉండకూడదు...**

**నిర్దేశిత గడువులోపల సమస్యను పరిష్కరించాలి అంతేకాకుండా వివరాలను అర్జీదారులకు తెలియ పరచాలి....... జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా.**



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా,జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ ,తెలుగు గంగ ప్రత్యేక అధికారులు కేశవర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ ,ఐటిడిఏ పిఓ శ్రీనివాసరావు ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి తగు పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని ఆయన అధికారులకు సూచించారు. ఈ పి టి ఎస్ ను త్వరితగతిన అప్లోడ్ చేయాలని అప్లోడ్ చేయని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో చేగువేరా ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు మంచినీటి వసతి భోజన వసతి మరియు పెద్దమ్మ చికిత్స కేంద్రాన్నీ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశారు......

## సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

ముందస్తు భద్రతా సమన్వయం నిర్వహించిన కలెక్టర్, ఎస్పీ



కావలి, మే 18 : ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి తుమ్మలపెంట పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 19న తుమ్మలపెంటలో మత్స్యకారసేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొని మత్స్యకారుల ఖాతాలకు ఆర్థికసాయం జమచేయనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజితా వెజేండ్ల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసింది. సోమవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి కలెక్టర్, ఎస్పీ తుది ఏర్పాట్లు పరిశీలన చేశారు. ముందస్తు భద్రతా సమన్వయం నిర్వహించి అన్ని ఏర్పాట్లు క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. హెలీప్యాడ్, బహిరంగసభ, సీఎం ముచ్చటించనున్న మత్స్యకార కుటుంబం, సీఎం పాల్గొనే పార్టీక్యాడర్ మీటింగ్ ప్రదేశాలను అధికారులతో కలిసి కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Printed by: komalagunta Nageswara Rao D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, Published by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Owned by : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Printed at : Deepak roshan Graphics Digital&Mutt colour printers, D.NO.16-256/3,UP Stair,Near Hanuman Temple, sankaraiah Buildings,Rayaji street, Nellore, sri potti sriramulu Nellore Dist. ANDHRAPRADESH PiNNo-524001, published at :D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District, Editor : KALIKI UDAYKUMAR REDDY D.NO.Lig1-697, kalluru palli Housing Board colony, Nellore-524004 S.P.S.R Nellore District,